


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 113 శుక్రవారం 25-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

### పహల్గామ్ దాడి హేయమైన చర్య

### అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన



**న్యూఢిల్లీ,ఏప్రిల్24:** ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు– మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు.

## నరమేథం సృష్టించిన వారిని వదలబోం

### వారికి అండదండగా ఉన్న వారినీ వదలం

### ప్రపంచదేశాలకు అర్థమయ్యేలా మోడీ హెచ్చరిక



**పాట్నా,ఏప్రిల్24:** కాశ్మీర్‌లో నరమేథం సృష్టించిన ముష్కరులను, వారికి అండగానిలిచిన వారిని వదిలి పెట్టబోమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలకు భారత్ హెచ్చరిక అర్థం అయ్యేలా ఇంగ్లీష్‌లో కూడా మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోడీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు– తెలుస్తోంది. ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్' అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉగ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కేవలం ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసేందుకే మోడీ ఆంగ్లలో ప్రసంగించినట్లు అర్థం అవుతోంది.

## పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట

### సుబేదారి పిఎస్ కేసులో అరెస్ట్ చేయొద్దని ఆదేశం



హైదరాబాద్,ఏప్రిల్24: పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది.. సుబేదారి పీఎస్‌లో నమోదైన కేసులో అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. సోమవారం వరకు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశించింది. దర్యాప్తు కొనసాగించొచ్చని, పోలీసులకు సహకరించాలని కౌశిక్ రెడ్డికి సూచించింది.. క్వారీ యజమాని మనోజ్‌ను 50లక్షల ఇవ్వాలంటూ బెదిరించాడని కౌశిక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. మనోజ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు సుబేదారి పీఎస్‌లో కేసు నమోదైంది. కేసును కొట్టేయాలంటూ పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షయల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు.. 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఉన్నాయని న్యాయవాది కోర్టుకు తెలిపారు.

## ఎన్‌డిఏ కూటమిలో చేరేందుకు కెటిఆర్ తహతహ

### - జనతా గ్యారేజీలో హీరో కొడుకే విలన్ - అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,ఏప్రిల్24: ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకి మాజీమంత్రి కేటీఆర్ వల వేస్తున్నారని అన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్‌గా మాట్లాడు తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడారు. కనీసం కేసీఆర్ కుటు–ంబం నుంచి కాకుండా వేరే వెలమనైనా బీఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు.

## రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

### కాశ్మీర్ దాగి ఘటన పరిణామాలపై చర్చ

### రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి



**న్యూఢిల్లీ,ఏప్రిల్24:** కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు– తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు– సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ– దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

### కాంగ్రెస్ సిద్ధాంతం అంటే సామాజిక న్యాయం దిశగా

## నాయకుల తయారీ!



### జంపింగ్ జపంగులకు చెక్ పెట్టి నూతన నాయకుల తయారీ దిశ గా కాంగ్రెస్ అడుగులు

### 2017 నుండి పార్టీలో ఉన్నోళ్లకే పెద్ద పీట అంటే నిజమైన నాయక త్వ నిర్మాణం వైపు కాంగ్రెస్ అడుగులు

"ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం పరిణతి చెంది ముందుకు వచ్చాక కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీల్లో ఉన్న అగ్రశ్రేణి నాయకత్వం అంతా సమైక్యాంధ్ర పాలకుల కనుసన్నల్లో ప్రత్యేక సాధన ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారు. ఆ ఉద్యమము పార్టీలకతీతంగా ప్రజలను ఒక్కటి చేసింది. దాంతో ఏళ్ల తరబడి ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాజకీయ అధికారాన్ని అనుభవించిన ఆ రెండు పార్టీల అగ్రనాయకత్వం, వారిని బలపరుస్తూ కొనసాగిన ద్వితీయ శ్రేణి నాయకులు, గులాబీ తీర్థం పుచ్చుకున్నారు మళ్ళీ గులబి పార్టీలో దర్జాగా ఎంజాయ్ చేశారు మళ్ళీ 10ఏళ్ళు గా ప్రత్యేక రాష్ట్ర పాలన లో అవ్వే మాటలు అవ్వే నోళ్లు గా డూమ్ డామ్ అంటూ ఊరేగారు అయితే విసిగి విసిగిన జనం తెచ్చుకున్న తెలంగాణలో సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులు ధరణి పేరున జరిగిన దోపిడీకి తెరదించి మళ్ళీ ప్రత్యేమ్నాయంగా దిక్కు లేని పరిస్థితుల్లో కాంగ్రెస్ రావాలి కావాలి అని ఓట్ల యుద్ధం చేశారు దీనికి తోడు రాహుల్ జోడో యాత్ర తోడు అయ్యింది, కారణ జన్ముడు అంటారా!లేక కాల భైరవుడు అంటారో తెలువదు కాని తాడు ఎక్కేటోని కన్నా తలదన్నేటోడు ఉంటాడన్నట్లు కెసిఆర్ కు చెక్ పెట్టడానికి సరైనోడు రేవంత్ రెడ్డితో రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి బిఆర్ఎస్ పోవడానికి ప్రజలే ముఖ్యం భూమిక, కాని గెలిచిన వారు ఎవరో ఒకటి అర తప్ప అంతా నిమిత్తమాత్రులే..."



2 లో..

### కాంగ్రెస్ సిద్ధాంతం అంటే సామాజిక న్యాయం దిశగా

# నాయకుల తయారీ!

**జంపింగ్ జపంగులకు చెక్ పెట్టి నూతన నాయకుల తయారీ దిశ గా కాంగ్రెస్ అడుగులు**

**2017 నుండి పార్టీలో ఉన్నోళ్లకే పెద్ద పీట అంటే నిజమైన నాయక త్వ నిర్మాణం వైపు కాంగ్రెస్ అడుగులు**



"ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం పరిణతి చెంది ముందుకు వచ్చాక కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీల్లో ఉన్న అగ్రశ్రేణి నాయకత్వం అంతా సమైక్యాంధ్ర పాలకుల కనుసన్నల్లో ప్రత్యేక సాధన ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారు. ఆ ఉద్యమము పార్టీలకతీతంగా ప్రజలను ఒక్కటి చేసింది. దాంతో ఏళ్ల తరబడి ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాజకీయ అధికారాన్ని అనుభవించిన ఆ రెండు పార్టీల అగ్రనాయకత్వం, వారిని బలపరుస్తూ కొనసాగిన ద్వితీయ శ్రేణి నాయకులు, గులాబీ తీర్థం పుచ్చుకున్నారు మళ్ళీ గులబి పార్టీలో దర్జాగా ఎంజాయ్ చేశారు మళ్ళీ 10ఏళ్ళు గా ప్రత్యేక రాష్ట్ర పాలన లో అవ్వే మాటలు అవ్వే నోళ్లు గా డూమ్ డామ్ అంటూ ఊరేగారు అయితే విసిగి విసిగిన జనం తెచ్చుకున్న తెలంగాణలో సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులు ధరణి పేరున జరిగిన దోపిడీకి తెరదించి మళ్ళీ ప్రత్యేమ్నాయంగా దిక్కు లేని పరిస్థితుల్లో కాంగ్రెస్ రావాలి కావాలి అని ఓట్ల యుద్ధం చేశారు దీనికి తోడు రాహుల్ జోడో యాత్ర తోడు అయ్యింది, కారణ జన్ముడు అంటారా!లేక కాల భైరవుడు అంటారో తెలువదు కాని తాడు ఎక్కేటోని కన్నా తలదన్నేటోడు ఉంటాడన్నట్లు కెసిఆర్ కు చెక్ పెట్టడానికి సరైనోడు రేవంత్ రెడ్డితో రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి బిఆర్ఎస్ పోవడానికి ప్రజలే ముఖ్యం భూమిక, కాని గెలిచిన వారు ఎవరో ఒకటి అర తప్ప అంతా నిమిత్తమాత్రులే..."



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 24:**
15 నెలలు కాంగ్రెస్ పాలన నడుస్తోంది, గతపాలన లో లేని సంక్షేమ పథకాలు విప్లవాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిలుపు నిచ్చారు. గ్రామమల్లోంచి గ్రౌండ్ రిపోర్ట్ తెప్పించుకున్నారు కనుకనే సరికొత్త నిర్ణయాలకు శ్రీకారం చుడుతున్నారు.

కాంగ్రెస్లో పునాది కార్యకర్తల నుంచి నాయకులను తయారు కాకుండా ఎక్కడో అపశృతి జడ్యం పార్టీని బ్రష్టు పట్టిస్తోందనే అనుమానాలు నివృత్తి తీసుకునే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారు ఆయారామ్ గయా రామ్ లకు చెక్ పెడుతోంది అని తెలుస్తోంది. చెదిరిన బి ఆర్ఎస్ గూటి నుండి ఎగిరిన పక్షులు కాంగ్రెస్ గూటిలో చేరుతున్నాయి సంక్షేమ పథకాలకు గండి కొడుతూ.. చాప కింది నీరులాగ గులాబీ పార్టీ సెకండ్ శ్రేణి నాయకులు కాంగ్రెస్ లోకి మెల్లగా రావడాన్ని నిరోదించే భాగం లోనే సీనియర్స్ కే పెద్ద పీఠ వేయాలి అనే నిర్ణయానికి వచ్చారనేది తెలుస్తోంది. అందుకే 2017 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వాళ్ళనే 70మంది పరిశీలకులగా సెలక్ట్ చేస్తూ ఆహ్వానించారు. అయితే కాంగ్రెస్ లో బాసిజానికి లేదని అర్థం అవుతోంది,కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్స్ కు అవకాశాలు రాబోతున్నాయి అని కార్యకర్తల్లో హర్షం వ్యక్తం అవుతుంది బిఆర్ఎస్ క్యాడర్ రావొచ్చు, కాంగ్రెస్ లో ఉండొచ్చు కాని సంక్షేమ పథకాల్లో జోక్యం చేసుకొని మళ్ళీ అవే నోళ్లు అవే మాటలు కాకుండా కాంగ్రెస్ ను పట్టిన జంపింగ్ జపాంగుల జాడ్యం నుంచి ప్రక్షాళన చేసే దిశగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కొత్త నాయకుల నాయకుల తయారు దిశగా వేసే వ్యూహాత్మక అడుగులు కాంగ్రెస్ పార్టీలో పరిణామాలు ఎలా ఉంటాయో!గమనించాలి

# స్వచ్ఛందంగా తరలుదాం -విజయవంతం చేద్దాం...

**బిజై తెలంగాణ-జై కేసీఆర్ నినాదాలతో హొరెత్తిన ఇల్లందు గడ్డ**



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 24**
ఈనెల 27న బిఆర్ఎస్ 25వ వసంతాల రజతోత్సవ సభ సందర్భంగా ఈరోజు ఇల్లందు నియోజకవర్గ కేంద్రమైన ఇల్లందు పట్టణం నందు లిఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్ మరియు బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపకులు %ఉ% మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ గారి ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ మండల పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీని నిర్వహించి చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మరియు %దీ=ూ% పార్టీ వ్యవస్థాపక సభ్యులు%ఉ%మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగబోయే మన ఇంటి పార్టీ 25 వసంతాల పండుగకు స్వచ్ఛందంగా తరలి కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరారు. తెలంగాణ అనే పదాన్ని పలకడం నిషేధించిన సభ నుంచే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ గులాబీ పార్టీ అని, ఒకే ఒక్కడుగా పార్టీని స్థాపించి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు ఇది మా తెలంగాణ అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన నాయకుడు మన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారు అని, అన్నారు. మాది తెలంగాణ అని చెప్పుకోవడంలో నాముషీ పడ్డ తెలంగాణ ప్రజలకు ఇది మా తెలంగాణ మన తెలంగాణ అని సగర్వంగా గల్లా ఎత్తుకొని చెప్పుకునేలా చేసింది గులాబీ జెండా మరియు గులాబీ అధినేత కేసిఆర్ గారు అని అన్నారు. అలాంటి గులాబీ జెండా పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకుని ఈ నెల 27న రజతోత్సవ పండగ జరుపుకుంటుందని అట్టి పండుగకు ప్రతి ఇంటి నుండి గులాబీ దండులాగా కదిలి, ఊరు వాడ ఏకమై, ప్రతి వాడ వాడలో గులాబీ జెండాని ఎగురవేసి స్వచ్ఛందంగా కదలి రావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు... ఈ యొక్క కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి యువజన విభాగం ఆటో యూనియన్ విభాగం మహిళా విభాగం మండల కమిటీ టౌన్ కమిటీ వారు మరియు గులాబీ పార్టీ సైనికులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది.

# ఉగ్రదాడులు చేసిన వారిని వెంటనే ఎన్కౌంటర్ చేయాలి

**ఫహల్ గామ్ ముష్కర దాడికి అమరులైన వారి ఆత్మ కు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ చేసిన తొర్రూర్ ముస్లిం లు**




**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 24**
కాశ్మీర్ లోయ ప్రాంతమైన మరో స్విట్జర్లాండ్ నుంచి తలపించే పర్యాటక ప్రాంతమైన ఫహల్ గామ్ ప్రాంతానికి విచ్చేసిన యాత్రికులపై పాకిస్తాన్ ముష్కరులు చేసిన మరణ హోమానికి ఖండిస్తూ తొర్రూరు పట్టణంలో ముస్లిం సోదరులు కోవతుల ర్యాలీ నిర్వహించారు ఇది మానవాళిపై చెరగని మచ్చ కాశ్మీర్లో విహారానికి వెళ్లిన సామాన్య ప్రజలపై కాల్పులు జరపడం సైలెంట్ గా నరాలు తెంచినట్లే భవిష్యత్తులో భరించలేని బాధ మూడు చోట్ల పది నిమిషాల పాటు కాల్పులు పహల్గంలో ఉగ్రవాదుల చేతిలో కొత్తగా పెళ్లి అయి హనీమూన్ కి వెళ్ళిన జంటలు సైతం వదలని ఉగ్రవాదులు ఇలాంటి ఉగ్రవాదులను వెంబడే ఉరి తీయాలి ఖండిస్తూ తొర్రూర్ పట్టణంలో ముస్లిం నాయకులు మహ్మద్ రహీం మాజీ ఎంపిటిసి చిట్యాల సభ్యుడు ఎస్కే అంకుష్ మరియు మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి జలీల్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి అమీర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతుల పట్టుకొని ర్యాలీని మస్జిద్ నుండి గాంధీ విగ్రహం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం చౌరస్తాలో ముస్లిం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తమ ముక్తకర్థంతో ఖండిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఈ కవ్వింపు చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ పై కఠిన చర్యలకు పూనుకోవాలని కోరుతున్నామని అన్నారు ప్రశాంతంగా ఉండే ప్రాంతాలలో ముష్కరులు వివిధ ప్రాంతాల్లో దాడులకు పాల్పడటం ఎంతో విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జామ మసీదు సదర్ కమిటీ అధ్యక్షుడు అలీమ్, కార్యదర్శి ఎండి మౌలానా, కోశధికారి యూసఫ్, ముస్లిం మత పెద్దలు యాకూబ్ పాషా, సయ్యద్, గుంశావళి,గఫార్, మహమూద్,బాబా, జఫిరుద్దీన్, ఖలీల్,బషీర్, ఇస్లాం,రషీద్, రియాజ్, కరీం,గౌస్ పాషా, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్లో సత్తా చాటిన ఇల్లెందు విద్యార్థులు

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 24.**



ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలో ఇల్లందు మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రంలో ఉత్తమ ర్యాంకులలో ఒకరుగా నిలిచారు. మండలంలోని బుజ్జాయి గూడెం గ్రామానికి చెందిన గంగా ధరణి రవి, విజేత ల కుమార్తె శ్రీజ తెలంగాణ గురుకులం హసన్పర్తి,వరంగల్ లో విద్యను అభ్యసిస్తూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించింది. అదేవిధంగా మండల పరిధిలోని సంజయ్ నగర్ గ్రామానికి చెందిన పొడుగు రాంబాబు విజయ ల కుమార్తె బిందు స్థానిక శ్రీ చైతన్య కళాశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించింది, ఇరువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకు రావడంతో స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, పలువురు విద్యావేత్తలు, పట్టణ ప్రముఖులు, విద్యార్థినిలకు అభినందనలు తెలియజేశారు.

## డాక్టర్ సాయి చరిష్మాకు ఘన సన్మానం

**వైద్య సేవలను కొనియాడిన ఎమ్మెల్యే**

**కోరం కనకయ్య, ప్రజా కవి జయరాజ్, డిఎస్పీ చంద్రభాను**

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 24**



ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మా ను ఘనంగా సన్మానించారు, ప్రకృతి ఆరోగ్య మహాసభలు ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్ నందుగల అయిత కాంప్లెక్స్ ఘనంగా జరిగాయి. ఇల్లందులో సీనియర్ జర్నలిస్ట్, మెడికల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు కూతురు సాయి చరిష్మా ఉన్నత వైద్య విద్యను అభ్యసించి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో తన వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ సాయి చరిష్మా సేవలను గుర్తించిన ఆరోగ్య సభల నిర్వాహకులు ముఖ్య అతిధులచే ఘనంగా సన్మానింపజేశారు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రముఖ ప్రజాకవి కాళోజి నారాయరావు అవార్డు గ్రహీత జయరాజ్, ఇల్లందు డిఎస్పి చంద్రబాను, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి చరణ్ సేవలను ఎమ్మెల్యే కోరం కొనియాడారు, చిన్న వయసులోనే ఉన్నత వైద్య విద్యను అభ్యసించి, మంచి అనుభవంతో ఏజెన్సీ ఏరియా లాంటి ఇల్లందులో వైద్య సేవలు అందించడం అభినందనీయం అని కొనియాడారు.

## నిస్వార్థ సేవకు నిదర్శనం

**పోయిన పర్సును బాధితుడికి అప్పగించిన ఎస్ఐ కుశ కుమార్**

**ఏప్రిల్ 24 /తొలిసమయం కొత్తగూడ :**



పోలీసుల సేవా ధోరణి, నైతిక విలువలకు నిదర్శనంగా నిలిచే ఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో చోటు చేసుకుంది. మొండ్రాయిగూడెం గ్రామానికి చెందిన సురేష్ అనే యువకుడు గూడూరులోని ఓ కార్యక్రమం ముగించుకుని కొత్తగూడకు వస్తుండగా మార్గమధ్యంలో తన పర్సును కోల్పోయాడు.పర్సులో డబ్బుతో పాటు, వ్యక్తిగత గుర్తింపు పత్రాలు, కీలకమైన డాక్యుమెంట్లు ఉన్నాయని పేర్కొంటూ, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు స్పందించిన కొత్తగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కుశ కుమార్, తన సిబ్బందితో కలిసి తక్షణమే అన్వేషణ చేపట్టి అతి తక్కువ సమయంలో పర్సును గుర్తించి, దాన్ని యధాతథంగా బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు ఎస్సై కుశ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఈ స్థాయిలో స్పందిస్తారని ఊహించలేదు, నిజంగా భద్రత కలిగిన భావన కలిగింది" అని పేర్కొన్నాడు.పోలీసుల బాధ్యతాయుత నడవడి పట్ల ప్రజలు ప్రశంసలు కురిపిస్తు. "ఈ తరహా ఉదాహరణలు పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరుస్తాయి" అని స్థానికుల అన్నారు.

## ఎల్కతుర్తి లో రజతోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 23**



వరంగల్– కె.టి.రామారావు బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బంద ప్రకాష్, మండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీకొండ మధు సుధనాచారి, మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు మరియు ఇతర ప్రముఖులు మధ్యాహ్నం ఎల్కతుర్తి ని సందర్శించారు. %దీ=ూ% పార్టీ రజతోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ వ్యవస్థాపక దినోత్సవమైన ఏప్రిల్ 27న ఎల్కతుర్తి లో భారీ బహిరంగ సభ జరుగుతోంది. అందులో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సిరిసిల్ల కెటి రామారావు ఎల్కతుర్తి లోని బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించడానికి వేదికను సందర్శించారు.ఈ పర్యటనలో ఎంపీ వద్ది రాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కేటీఆర్ విలేకరులతో మాట్లాడే ముందు, జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద మారణహోమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించేందుకు బిఆర్ఎస్ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్రెడ్డి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీంద్రరావు, పోచంపల్లి శ్రీనివాస్రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ మంత్రులు రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు దాసెం వినయ్భాస్కర్, చల్లధర్మారెడ్డి, పీడీ నానందరం, రాంరెడ్డి, శంకర్ నాయక్, పార్టీ నాయకులు రవళి, శ్రీనివాస్, రాంరెడ్డి, శంకర్ నాయక్. అమృత్ చౌహాన్, యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జూన్ మొదటి వారం వరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 24**
కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ గోదాంలో బియ్యం నిల్వలను తనిఖీ చేసిన కలెక్టర్ హనుమకొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జూన్ మొదటి వారం వరకు నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో డిఆర్డిఏ ఐకెపి ద్వారా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, ఎంత ధాన్యం కొనుగోలు చేసిన వివరాలతో పాటు ధాన్యపు సంచులు, టార్పాలిన్ కవర్లు, రికార్డుల నిర్వహణ, ధాన్యం అమ్మిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం, మిల్లులకు ధాన్యం తరలింపు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. మాయిశ్చరైజర్ మిషన్ ద్వారా తేమ శాతాన్ని చూస్తున్నారా అని నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కమలాపూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు రెండువేల క్వింటాల సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా ఇందులో 110 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగుతుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 37 మిల్లులకు తరలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం ద్వారా వాతావరణ పరిస్థితులను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సమాచారాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సీజన్ మాదిరిగానే సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా బోనస్ ను అందజేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ జూన్ మొదటి వారం వరకు కొనసాగే దృష్ట్యా వీటన్నింటిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన అనంతరం మార్కెట్ యార్డు లోని గోదాముల్లో బియ్యం నిల్వలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ ఐలయ్య, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, స్థానిక ఎంపీడీవో గుండె బాబు, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేసుకోవాలి

## కమలాపూర్ మండలం దేశ రాజు పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 24**
హనుమకొండ: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న పలువురు లబ్ధిదారులను నిర్మాణ వివరాలను, ఇప్పటివరకు అయిన వ్యయం, పేమెంట్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణానికి సంబంధించి దశలవారీగా బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఇల్లును మంచిగా నిర్మించుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి నాణ్యమైన మెటీరియల్ ను వినియోగించుకోవాలన్నారు. వర్షాకాలం నాటికి నిర్మాణ పనులు



పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా స్థిర నివాసం ఏర్పడుతున్నందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ రాణి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఎంపీడీవో గుండె బాబు, తదితరులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# గేయా ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 24**
వరంగల్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఏనుగుల రాకేష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో గేయా ఆవిష్కరణ లో పాల్గొనడం జరిగింది అందులో భాగంగా బిఆర్ఎస్ కొత్త పాట ఎస్సార్ కన్వెన్షన్ లో ఎగిసే భలే ఎగిసే సారే రావాలంటూ వరంగల్ పిలిచేర పాటని ఆవిష్కరణ చేయడం జరిగింది ఇందులో భాగంగా పద్మశ్రీ సమ్మయ్య, మానుకొండ ప్రసాద్ ఇతర ప్రముఖులు పాల్గొనడం జరిగింది ఆ తర్వాత సభ స్థలాన్ని ఎల్కటర్తి లో సందర్శించారు. %దీ=ూ% పార్టీ రజతోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ వ్యవస్థాపక దినోత్సవమైన ఏప్రిల్ 27న ఎల్కటూర్తిలో భారీ బహిరంగ సభ జరుగుతోంది. ఎల్కటూర్తి లోని బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించడానికి వేదికను సందర్శించారు. ఈ పర్యటనలో ,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రోజులలో కలకు అంకితమైన అటువంటి వాళ్లకు ప్రోత్సహించడం చాలా అవసరం అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు రాబోయే రోజులలో మనుకొండ ప్రసాద్కు పద్మశ్రీ వస్తుందని నేను ఆశిస్తున్నాను అని తెలపడం జరిగింది. మరొక పాట రిటైర్డ్ ఎమ్మార్వో సిరాజ్ రాశారు అది కూడా చాలా బాగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమానికి పాల్గొన్న అందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు మరియు రాబోయే రోజులలో కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ వస్తుందని తెలిపారు. రాష్ట్రం సాధించేవరకు పోరాడిన కేసీఆర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిఆర్ఎస్ అభిమానులు కవులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 24**
భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి నూతన ఆర్ ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టంపై జఫర్ గడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటితో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా, పరిష్కరించడానికి అవకాశం ఉందని అన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని వెల్లడించారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాలని, కానీ భూ భారతి చట్టంలో తహశీల్దార్ నుండి ఆర్డిఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ నకు వెళ్లడానికి అవకాశం కల్పించారని అన్నారు. ఈ చట్టం వల్ల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. అదే విధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులు కూడా పరిష్కారమవుతాయని తెలిపారు. భూదార్‌కార్డుల జారీ, ఇంటి స్థలాలు, ఆబాది, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ కొత్తగూడ మండలంలో క్రొవత్తుల ర్యాలీ

ఏప్రిల్ 24/ తొలిసమయం కొత్తగూడ :



పహాల్గామ్ లో జరిగిన హృదయవిదారక ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ కొత్తగూడ మండల కేంద్రంలో బీజేపీ మరియు మీడియా ప్రతినిధుల ఆధ్వర్యంలో క్రొవత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలు నినాదాలు చేస్తూ ఉగ్రవాదులను తీవ్రంగా వ్యతిరేకించారు."దేశాన్ని చీల్చే వారిని ఉపేక్షించకూడదు", "ఉగ్రవాదులకు కఠిన శిక్షలు వేయాలి", "బలైపోయిన అమాయకులకు న్యాయం చేయాలి" అంటూ గట్టిగ నినాదా లు చేయడమే కాకుండా, దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలులు అర్పించి, శాంతి, సమానత్వం మరియు న్యాయానికి ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు, స్థానిక ప్రజలు సైతం విశేషంగా పాల్గొన్నారు.

# సంతాప, శాంతి ర్యాలీ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 24**



జమ్మూ కశ్మీర్ పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక పర్యాటకుల ప్రాణనష్టం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారతమాత బిడ్డలైన 28 మంది పర్యాటకులు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరం. ఈ దారుణ ఘటనపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, హనుమకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు గురువారం సాయంత్రం 6:30 గంటలకు బాలసముద్రంలోని పార్టీ కార్యాలయం నుండి సుబేదారి అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే ఉగ్రవాదుల కుట్ర ఇది. కశ్మీర్‌లో జరిగినా దాని ప్రకంపనలు అన్ని రాష్ట్రాల్లో గుబురుపుట్టిస్తున్నాయి. అమాయకులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత బాధాకరం. భారతీయుల ఐక్యతను దెబ్బతీసేందుకు ఉగ్ర మూకలు ప్రయత్నిస్తున్నా, మన ప్రజలు శాంతియు తంగా, ఐక్యంగా ఎదుర్కొనాలి. భారతీయుల ఆత్మస్థైర్యాన్ని ఎలాంటి దొంగదెబ్బలతోనూ దెబ్బతీయలేరు. దేశ భద్రతకు ముప్పుగా మారుతున్న ఇటువంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన కుసుమాంజలి సూర్య

## ప్రభుత్వ పరంగా పూర్తి మద్దతు అందిస్తామని హామీ

ఏప్రిల్ 24/ తొలిసమయం కొత్తగూడ:



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం దుర్గారాం గ్రామంలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదం గ్రామాన్ని శోకస ముద్రంలో ముంచింది. ఈ దుర్ఘటనలో మౌనిక, నవ్యలత అనే అక్కాచెల్లెళ్లు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య గురువారం గ్రామానికి చేరుకున్నారు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క గారి ఆదేశాల మేరకు కుసుమాంజలిసూర్య బాధిత కుటుంబాలను కలిసి ఓదార్చారు. "బోలెడు భవిష్యత్తు ఉన్న అమాయక బాలికలు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం" అని ఆమె విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఆమెతోపాటు మాజీ ఎంపీపీ బానోత్ విజయ, రూపుసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, మాజీ జడ్పిటిసి పుల్సం పుష్పలత, టీపీసీసీ సభ్యులు చల్ల నారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కారోజు రమేష్, డిసిసి సభ్యులు వీరనేని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర జనార్ధన్ రెడ్డి, నోముల ప్రశాంత్ యాదవ్, ఉపేంద్ర చారి, ముస్కు వెంకన్న, గొందిరాజు పల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణా అడ్డుకుంటే చంపేస్తారా

## హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్

**తొలిసమయం, బూర్గంపహాడ్ ఏప్రిల్ 24 :**



జింకల గూడెం గ్రామంలో అక్రమంగా గోవులను తరలించే లారీని అడ్డుకోబోయిన బిజెపి మండల అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ తో పాటు మరో కార్యకర్తపై జింకల గూడెం గ్రామానికి చెందిన కొంతమంది మైనార్టీలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి చంపేందుకు ప్రయత్నించారని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఉన్న బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలో విచ్చలవిడిగా గోవుల వ్యాపారం నిర్వహిస్తుంటే ప్రశ్నించిన మండల అధ్యక్షుడిపై విచక్షణారహితంగా కొట్టి గాయపరచడం సమంజసం కాదన్నారు. న్యాయపరంగా అన్ని హక్కులు ఉంటే దొంగ చాటుగా గోవులను ఎందుకు తీసుకెళ్తున్నారో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మండలంలో కొంతమంది వ్యక్తులు మాఫియాగా ఏర్పడి గోవులను సరఫరా చేస్తున్నారని ఇటువంటి వాటిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. తమ పార్టీ మండల అధ్యక్షుడు పై మరియు మరో వ్యక్తిపై దాడి చేసిన సదరు వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .లేని యెడల తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఈ సంఘటనను ఎంతవరకైనా తీసుకెళ్లడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు అధికారులు పక్షపాత వైఖరితో పనిచేయాలని , ఆ కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. సాయి శ్రీనివాస్ కుటుంబానికి మరియు కార్యకర్త కుటుంబానికి తమ పార్టీ తరఫున అండదండలు అందిస్తామని న్యాయం జరిగే వరకూ పోరాడుతామని అన్నారు. వెంటనే దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని లేనియెడల చర్యలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ సమావేశంలో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు ప్రసాద్ రావు, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, బాలు నాయక్, బాలాజీ, సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

## ఏఐసిసి ఇంచార్జి తో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి భేటీ

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్24**



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను మీనాక్షి నటరాజన్‌కు వివరించారు. అలాగే పార్టీ నిర్మాణం, స్థానిక రాజకీయ పరిస్థితులు, బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను గురించి వారితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చర్చించగా, సానుకూలంగా స్పందించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ, అన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానాలను మన పార్టీ క్లీన్ స్వీప్ చేయడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 27న ఛలో వరంగల్ రజతోత్సవ సభ



**తొలి సమయం పెద్ద వంగర ఏప్రిల్24**

పెద్దవంగర మండల కేంద్రంలోని ఉప్పరగూడెం గ్రామంలో 27వ తారీఖున ఛలో వరంగల్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని ఉప్పరగూడెం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది వరంగల్ జరిగే మీటింగ్ విజయవంతం చేయాలని కోరారు మరియు నూతన గ్రామ బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా గద్దల రమేష్ ని అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు దుంపల సమ్మయ్యజమున వేముల రఘు మండల మైనార్టీ సెల్ షర్బుద్దీను మాజీఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు దుంపల వేణు సాగర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి దుంపల సమ్మయ్య మాజీ ఉప సర్పంచ్ సోమ సతీష్ మండల ఎస్సీ సెల్ ఉపఅధ్యక్షులు పాశం రమేష్ గ్రామ సీనియర్ నాయకులు నీలం సాంబయ్య దుంపల రాజు గంగాధర్ సాయిలు బైన రఘుపతి పెద్ది బిక్షం పాశం సంపత్ సోమ కిష్టయ్య తిమ్మిడి వెంకన్న దుంపల రాము మాజీ వార్డు సభ్యులు ముస్కు మహేందర్ ఓరుగంటి బక్కయ్య వెంకన్న విష్ణు రవికుమార్ సిహెచ్ విష్ణు పాల్గొన్నారు.

## పాక్ ముష్కర దాడికి నిరసనగా ముస్లింల భారీ ర్యాలీ




**తొర్రూరు తొలి సమయం ఏప్రిల్ 24**

తొర్రూరు పట్టణ కేంద్రంలో పాకు పుష్కర దాడికి నిరసనగా ముస్లింలు భారీ ఎత్తున ర్యాలీ చేశారు కాశ్మీర్ లోయ ప్రాంతమైన మరో స్విట్జర్లాండ్ నుంచి తలపించే పర్యాటక ప్రాంతమైన ఫహల్ గామ్ ప్రాంతానికి విచ్చేసిన యాత్రికులపై పాకిస్తాన్ ముష్కరులు చేసిన దాడిని ఖండిస్తూ తొర్రూర్ పట్టణంలో ముస్లిం నాయకులు మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి జలీల్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి అమీర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతుల పట్టుకొని ర్యాలీని మస్జిద్ నుండి గాంధీ విగ్రహం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం చౌరస్తాలో ముస్లిం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తమ ముక్తకర్ఠంతో ఖండిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఈ కవ్వింపు చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ పై కఠిన చర్యలకు పూనుకోవాలని కోరుతున్నామని అన్నారు ప్రశాంతంగా ఉండే ప్రాంతాలలో ముష్కరులు వివిధ ప్రాంతాల్లో దాడులకు పాల్పడటం ఎంతో విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జామ మసీదు సదర్ కమిటీ అధ్యక్షుడు అలీమ్, కార్యదర్శి ఎండి మౌలానా, కోశధికారి యూసఫ్, ముస్లిం మత పెద్దలు యాకూబ్ పాషా, సయ్యద్, గుంశావళి,గఫార్, మహమూద్,బాబా, జఫిరుద్దీన్, ఖలీల్,బషీర్, ఇస్లాం,రషీద్, రియాజ్, కరీం,గౌస్ పాషా, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ త్వరలో ఖాళీ

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జి ఝాన్సీ రెడ్డి




**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 24**

కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పార్టీలో చేరుతున్న నాయకులు గాంధీభవన్ లో టిపిసీసీ చీఫ్ సమక్షంలో పార్టీలోకి డా.పొనుగోటి సోమేశ్వర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు గాంధీ భవన్‌లో టిపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా.పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపిపి కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సొమ్ల నాయక్, రాజేందర్, భోజ్యా, బానోత్ శ్రీను, జాతోత్ నరేష్, పద్మా యకేందర్, రవి నాయక్, కృష్ణ మూర్తి, నరసింహ నాయక్, మైనారిటీ నాయకులు ఎం.డి. అన్వర్, యూత్ నుంచి వీరమనేని రాజు, సురేష్ నాయక్, గుగులోతు అశోక్, నెహ్రూ నాయక్, మహిళా విభాగం నుంచి కేతావత్ అనుజా, దారవత్ అనిత, విమల తదితరులు వున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ చేరికలు ఇంకా... కొనసాగుతాయని, ఇంకా చాలా మంది నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వివాహం మరియు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, మేకల మల్లిబాబు యాదవ్

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 24.**

కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన చల్లా రవీందర్ కళావతి కుమారుడు కార్తీక్ - చిత్ర లేఖ ల ఆదర్శ వివాహం స్థానిక శివాలయంలో జరగగా వివాహ విందు కార్యక్రమంలో మరియు మరియు కామేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొడ్డిగర్ల సుందరం మరియమ్మ దంపతుల కూతురు చి.మానస వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు పండితాపురం గ్రామానికి చెందిన కొజ్జా నాగులు మంగమ్మ ల కుమారుడైన వీరబాబు మహేశ్వరిల వివాహం బుధవారం నాడు జరగగా గురువారం రోజు జరిగిన వివాహ రిసెప్షన్ లో మరియు కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన దారణ లక్ష్మీనారాయణ పద్మల కుమారుడు చి. సాద్వి, చి. రాజశ్రీ లకు జరిగిన వోణి, పంచ కట్టు వేడుకలలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డిపాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని, పంచ కట్టు వేడుక జరుపుకున్న చిరంజీవు లకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి సత్యం, రాం రెడ్డి



జగన్నాథ్ రెడ్డి నల్లమోతు లక్ష్మయ్య భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు చిలమర్తి ఉపేందర్, రామచంద్రు,బత్తుల వీరబాబు, మొగిలి శ్రీను , బండి నాగరాజు, జన్నారపు లింగయ్య మంజల రామకృష్ణ, బత్తుల రాంబాబు, బావ్ సింగ్, రమేష్ సొందు, గుగులోతు మంజ గుగులోతు కిషన్ గుగులోతు పంతులు, బానోతు తులిశ్య, గుగులోతు లచ్చిరాం, గుగులోతు రవి మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కర్యాలయాల ముందు ఖాళీ బిందెలతో ధర్నా

## సిపిఎం పార్టీ, మండల కమిటీ




**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 24**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ అద్వవర్యంలో తిలక్ నగర్, విజయ లక్ష్మి నగర్ గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ఖాళీ బిందెలతో ధర్నా గత నెల రోజులుగా సీపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు మండల విజయ లక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామ పంచాయితీ వార్డుల్లో ప్రజా సమస్యలను అధ్యయనం చేసి సామాజిక,వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయాల ముందు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ గుమస్తా వంశీ గారికి వినతి పత్రాలను విడివిడిగా సమర్పించారు. తదుపరి పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సుల్తానా అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా నేత అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు 6 గ్యారంటీ లను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన తర్వాత వాటి అమలుకు చిత్తశుద్ధి చూపక పోవడం సమంజసం కాదన్నారు. అడిగిన వారందరి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డు, త్రాగునీరు ,కరెంటు, ఇందిరమ్మ ఇళు మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పూసపల్లి ఓసీ ఎక్సటెన్షన్ పేరుతో అక్కడ ఇండ్ల నిర్మాణాన్ని, చిన్న చిన్న మరమత్తులు కూడా చేయకుండా సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ఇక్కడి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. విజయలక్ష్మి నగర్ పూసపల్లి ఓసీ నిర్వాసితులకు 2013 భూ నిర్వాసిత పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని వారు కోరారు.తిలక్ నగర్, విజయ లక్ష్మి నగర్ పరిధి లోని అన్ని వార్డులకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని, డ్రైనేజీ పారిశుధ్య పనులు చేపట్టాలని, వీధి దీపాలు అమర్చాలని , కోతులు,కుక్కలు,పందులు, దోమల బెడద నివారించాలని, లాల్ మహ్మద్ నగర్ దేవలప్మెంట్ కాలని లలో బొల్లి నగర్ బోరు నీరు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోపార్టీ మండల కమిటీ సభ్యులు,తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, వజ్జ సురేష్,మొలుగు శ్రీనివాస్, లకావత్ రోజా,నరేష్, గాజుల లీలా, అయ్యోరీ రామానుజ, జీడి బాలమ్మ, జాడి సారమ్మ, తార, షాహేద భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు రొంపేడు చెక్ పోస్ట్ చర్చ్ ఏరియాలలో కార్డెన్ సర్చ్

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 24**

ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు ఇల్లందు పట్టణ రొంపేడు చెక్ పోస్ట్ చర్చ్ ఏరియాలో. ఎస్పీ సర్ గారి ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి సార్ గారి ఆధ్వర్యంలో, క్యాషియో చేయడం జరిగింది. కార్డెన్ అండ్ సెర్చ్ చేయగా 60 వాహనాలు పట్టుకొని కాగితాలు చెక్ చేయగా ఎటువంటి కాగితాలు లేని 5 టూ వీలర్ బండ్లను ఇల్లందు పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లడం జరిగింది. పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగింది ఇట్టి కార్డెన్ సెర్చ్ కి చర్చ్ రొంపేడు ప్రజలందరినీ ఒక దగ్గర పిలిపించి సైబర్ నేరాల గురించి, మరియు మత్తు పదార్థాల గురించి,



ట్రాఫిక్ అవేర్నెస్ గురించి హెల్మెట్ పెట్టుకో పోవడం వల్ల జరిగే ప్రమాదాల గురించి బండి ఇన్సూరెన్స్ చేయించు కోకపోవడం వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించి ముఖ్యంగా గుడుంబా వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది . అదేవిధంగా మత్తు పదార్థాలను గుర్తించే డాగ్స్ కాను కూడా పిలిపించి ప్రతి కిరణం షాపు మరియు అనుమానస్పద స్థలాలను చెక్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ఇన్స్పెక్టర్ మరియు ఇల్లందు ఎస్సై సూర్య మీరు సిబ్బంది పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101